



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 24 జనవరి 2026 పేజీలు 08

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్




## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేటలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో డిగ్రీ కళాశాలలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మితమవుతున్న 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, పాఠశాలలో చేపట్టిన మరమ్మత్తు, అభివృద్ధి పనులు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కోటపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులకు సకల వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని తెలిపారు. 10వ తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హరిత





**అసిఫాబాద్ ప్రతినిధి,జనవరి23, సూర్య మేజర్ న్యూస్ :**

18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకుని ఓటు హక్కు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రతిజ్ఞ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావులతో కలిసి హాజరై ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ గల దేశం మన భారత దేశమని, ప్రపంచంలో ఎక్కువ ఓటరు కలిగిన దేశమని అన్నారు. మన దేశంలో ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటును వినియోగించుకుంటున్నారని, గ్రామీణ ప్రాంతాల ఓటర్లు చైతన్యవంతంగా తమ ఓటును వినియోగించుకుంటారని తెలిపారు. పట్టణ ప్రాంతాలలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగంలో అశ్రద్ధ వహిస్తారని, అర్హత గల ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకుని ఓటు హక్కు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## అఓటు హక్కును ప్రతిఒక్కరు బాధ్యతగా వినియోగించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అది భారత రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప హక్కని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం స్థానిక తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నందు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి



ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల సమయంలో తమ హక్కును వినియోగించుకోవాలని సూచించారు. "మై ఇండియా - మై ఓట్"అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలని, వంద శాతం పోలింగ్ జరిగేలా చూడటం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది చేత "ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేస్తాం" అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ప్రిన్సిపాల్ లలిత కుమారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

---

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలి

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**



-ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం
- ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలి
- ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుంది
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని శిక్షణలో నేర్చుకున్న అంశాలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక ఎన్నికల అధికారి శంకర్ తో కలిసి ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ప్రక్రియ నామినేషన్ దశ నుండి ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, రిటర్నింగ్ అధికారుల హ్యాండ్‌బుక్ ప్రకారం పారదర్శకంగా,నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. శిక్షణలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా వ్యవస్థ, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ సిబ్బంది నియామకం, విధులు, ఎన్నికల సామగ్రి లభ్యత, పంపిణీ, ఎన్నికల నోటిఫికేషన్ జారీ, ఓటరు జాబితా ప్రదర్శన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ, ఎన్నికల గుర్తుల కేటాయింపు, ప్రచార కాల పరిమితులు, పోలింగ్ ఏర్పాట్లు, పోలింగ్ రోజు విధులు, బ్యాలెట్ బాక్సుల మూసివేత, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.

(మిగితా....2లో )

## ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### - జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల హెచ్ విభాగ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. నిబద్ధతతో, క్రమశిక్షణతో పని చేయాలని, విధులకు ఆలస్యంగా వచ్చే ఉద్యోగులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



సూర్య www.suryaa.com

శనివారం 24 జనవరి 2026

# రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు...జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,జనవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, ఆర్.టి.సి., విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలపై చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, రహదారులపై కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపివేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కూరగాయల వ్యాపారులు రహదారులపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. రహదారులపై వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు ఏర్పాట్లు చేయాలని, ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి లైసెన్సులు రద్దు చేయాలని, వారి వివరాలు, పరిమితికి మించి లోడింగ్ చేసి తనిఖీలలో పట్టుబడిన వాహనాల వివరాలను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గోశాలకు తరలించాలని తెలిపారు. అంతర్గత రహదారులలో కల్వర్టుల దగ్గర సూచికలు ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల నివారణను 20 శాతం మేర తగ్గించేలా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, జిల్లాలో 30 హాట్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, నగర పరిధిలో వాహనాల వేగ నియంత్రణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## గంగాపూర్ జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి .. జిల్లా కలెక్టర్ కె.హరిత

**రెబ్బెన,జనవరి 23, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతర మహోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్, ఇతర



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్య, వాహనాల పార్కింగ్, దుకాణ సముదాయాలు, భారీ కేడ్లు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతరలో ప్రముఖుల సందర్శన, అత్యవసర సేవలు నిమిత్తం అంబులెన్స్, ఇతర పూర్తి ఏర్పాట్లను చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వసంత పంచమి సందర్భంగా
## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**కడెం,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్ద బెల్లాల్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని సామూహిక అక్షరాభ్యాసం,అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద బెల్లాల్ ఉపసర్పంచ్ తక్కల్ల రమ్య అంగన్వాడి పిల్లలకు అక్షరాభ్యాసంతోపాటు అన్నప్రాసన చేశారు.అనంతరం అన్నప్రాసన లో పాల్గొన్న పిల్లలకు వెండి గిన్నెలు అంగన్వాడి నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ షహనాజ్ బేగం, చిట్యాల పంచాయతీ కార్యదర్శి సమ్రిన్, వార్డు సభ్యులు బత్తుల వంశీ, తదితరులు ఉన్నారు.



# శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఖచ్చితంగా అమలు చేయాలి

**- ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం- ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలి**
**- ఎన్నికల ఖర్చుల పరిశీలనపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుంది- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

నామినేషన్ ప్రక్రియలో పోస్టల్ బ్యాలెట్లు, ఫారం-ఎ, ఫారం-బి, కుల ధృవీకరణ పత్రాలు, డిపాజిట్ రాయితీలు, అభ్యర్థులు సమర్పించవలసిన ఒరిజినల్ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని,

నామినేషన్‌కు సంబంధించిన లోపాలు, తిరస్కరణలుఎన్నికల నిబంధనల ప్రకారం చెక్‌లిస్ట్‌ను తప్పనిసరిగా అనుసరించాలని



స్పష్టంగా చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ కోసం సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమించాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం పాటిస్తూ అధికారులకు సూచించారు. పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు విధులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల గుర్తుల కేటాయింపు, అభ్యర్థులు ఫారం-ఎ, ఫారం-బి, ఒరిజినల్ పత్రాలు సమర్పించాల్సిన అంశాలపై వివరించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో సైతం సంబంధిత శాఖల పనులు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఖానాపూర్ జర్నలిస్టులకు
## ఇళ్ల స్థలాలను కేటాయించండి

**ఖానాపూర్ రూరల్ జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ ప్రాంతంలో జర్నలిస్టులుగా పనిచేస్తున్న అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖానాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కు కోరడం జరిగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఆయనను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. అలాగే గణతంత్ర దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు ప్రధానం చేసే ఉత్తమ జర్నలిస్టు అవార్డులలో ఖానాపూర్ ప్రాంత విలేకరులను పరిగణలోకి తీసుకోవాలని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్‌కు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల రాజశేఖర్ కోరారు. పై రెండు విషయాలపై సానుకూలంగా స్పందించిన జిల్లా అదన కలెక్టర్ తదుపరి చర్యలు తీసుకుంటామని,జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు కోసం క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడి జర్నలిస్టులో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోళ్ల రాజేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ తన్వీర్, సమన్వయకర్త పాలిక్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు ఆసూరి సంతోష్, పుప్పాల శేఖర్, సాంకేత్ వర్ధన్, కైసర్, సిరిగారపు శంకర్, కౌసర్ జానీ సాజిద్ తదితరులున్నారు.



## విద్యార్థులకు సౌండ్ సిస్టమ్ అందజేసి స్వరూప హాస్పిటల్ వైద్యులు డా. స్వరూప - డా. శరత్ బాబు

**రామకృష్ణాపూర్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల మౌలిక సౌకర్యాల కోసం ఆర్థిక సహకారాలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని మంచిర్యాల స్వరూప హాస్పిటల్ వైద్యులు డా. స్వరూప - డా. శరత్ బాబు దంపతులు అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రాథమిక మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శుక్రవారం సౌండ్ సిస్టమ్ అందజేసి మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఎంచుకున్నట్లయితే ఉన్నత శిఖరాలను చేరుతారని విద్యార్థులకు వారు సూచించారు. విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలను నేర్చుకోవడానికి ఈ స్పీకర్ సిస్టమ్ బాక్స్ దోహదపడుతుందని పేర్కొన్నారు. హెడ్ మాస్టర్ వైద్య వనజ మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరం తెలుసుకొని పాఠశాలకు సహకరించిన వైద్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలియజేస్తూ తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. అంతేకాకుండా పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ లో నివాసం ఉంటున్న ఉష విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లను అందజేసినట్లు ఆమె పేర్కొన్నారు. పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అభినందుతూ వైద్యులు స్వరూప - శరత్ బాబు దంపతులు హెడ్ మాస్టర్ వనజను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సరళ, మల్లీశ్వరి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# బాసరలో కనులపండువగా వసంత పంచమి వేడుకలు

## - కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

**నిర్మల్ ప్రతినిధి జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.** చదువుల తల్లి కొలువై ఉన్న బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. వసంత పంచమి పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి ముందు, కలెక్టర్ తన కుమార్తెకు ఆలయ మండపంలో శాస్త్రోక్తంగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కలెక్టర్ దంపతులకు వేద ఆశీర్వచనాలు అందించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనం అనంతరం కలెక్టర్ ఆలయ క్యూలైన్లను పరిశీలించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడి, దర్శన ఏర్పాట్లపై ఆరా తీశారు.







ముఖ్యంగా చిన్న పిల్లలతో వచ్చే భక్తులకు పాలు, తాగునీరు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాటు. భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని వెళ్లేలా చర్యలు :ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసంత పంచమి పర్వదినం సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, భక్తులు ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకుని వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గోంట్లపేటలో సమ్మక్క సారలమ్మలకు మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే

**పెంచికల్ పేట్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:** పెంచికల్ పేట్ మండలంలోని గోంట్లపేట్ గ్రామంలో బండి ప్రభాకర్ నివాసంలో శుక్రవారం రోజు సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం తూకం వేసి మొక్కులు చెల్లించుకున్న సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన దేవతల కృప వల్ల అందరికీ మేలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం అధ్యక్షులు కుకిడే రాజేశ్వర్, ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచందర్, అన్నం రుక్మబాయి గణపతి, చప్పిడి రవి, బొట్టుపల్లి హరీష్ కృష్ణవేణి, నాయకులు చప్పిడి సత్యనారాయణ,ఘనపురం నాగేష్, చిలువేరు భాస్కర్, జునగరి మధుకర్, ప్రభాకర్, రాజన్న, వెంకన్న, బండి ప్రభాకర్,డోకే నారాయణ, సాయరి శ్రీను, వెంకన్న, ప్రభాకర్, అనంతరావు,సురేష్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలి

**సారంగాపూర్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బోర్డ్ ఆఫ్



ఇంటర్మీడియట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మెగా పేరెంట్స్,టీచర్స్ సమావేశాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ కందూరి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల,సహకారం చాలా కీలకమని,పరీక్షల తేదీ సమీపిస్తున్న తరుణంలో,విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యేలా చూడాలని,ఇంటిదగ్గర కూడా చదువుకునేలా శ్రద్ధ వహించాలని,చెడు వ్యసనాలకు,అలవాటు పడకుండా జాగ్రత్త వహించాలని,తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం కళాశాలలో చదివి ఉద్యోగులు పొందిన తల్లిదండ్రులను సన్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ను సన్మానించిన గోల్డెన్ బర్డ్ రియల్ ఎస్టేట్ సంస్థ

**కాగజ్నగర్, జనవరి23, సూర్య మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన గోల్డెన్ బర్డ్ రియల్ ఎస్టేట్ కార్యాలయ బాధ్యులు, ఇటీవల కాగజ్నగర్ కు బదిలీపై వచ్చిన మున్సిపల్ కమిషనర్ గౌరవార్థం ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోల్డెన్ బర్డ్ రియల్ ఎస్టేట్ కార్యాలయ ప్రతినిధుల బృందం నూతన మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి సంప్రదాయ రీతిలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వారు కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పట్టణ సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. నూతన మున్సిపల్ కమిషనర్ నియామకంతో పట్టణంలో ఎన్నాళ్లుగా పెండింగ్?లో ఉన్న పౌర సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజాహితానికి అనుకూలంగా ఉత్తమ సేవలు అందిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పట్టణ పరిశుభ్రత, మౌలిక వసతుల మెరుగుదల మరియు పారదర్శక పాలన అంశాలపై తమ ఆశలు, అంచనాలను వారు తెలిపారు. ఈ గౌరవానికి మున్సిపల్ కమిషనర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ పట్టణ అభివృద్ధి మరియు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిజాయితీగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.** వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి ఆశీస్సులు ఉంటే సకల కళలతో పాటు విద్య, జ్ఞానం లభిస్తుందని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వేదపండితుల సమక్షంలో సరస్వతి దేవి పూజను





భక్తిశ్రద్ధలతో నిర్వహించి వేద పండితులు చిన్నారుల చిట్టి చేతులతో సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ అంటూ చిన్నారులతో ఓనమాలు దిద్దించి చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఆచార్యులు కట్ట శిరీష, కార్యదర్శి దాసరి రాములు మాట్లాడుతూ విద్యాదేవత శ్రీ సరస్వతి మాత జన్మదినం కావడంతో ఈ విశిష్ట పర్వదినమున అక్షరాభ్యాసం చేయించుకున్న పిల్లలకు మంచి విద్యాబుద్ధులు, ఉజ్వల భవిష్యతు కలుగుతాయని అన్నారు. విద్యతోనే ప్రగతి సాధ్యమని, గత 51 సంవత్సరాలుగా ప్రతి యేట వసంత పంచమి రోజున శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరస్వతీ దేవికి అంకితం చేయబడిన వసంత పంచమి పుణ్యదినం రోజున తమ పిల్లలకి అక్షరాభ్యాసం చేయించాలని, చాలామంది ఆశపడతారని, చిన్నారులకు ఓనమాలు దిద్దించి వారి చదువుకు మొదటి అడుగు వేయించడం జరిగిందన్నారు. పిల్లలకి సరస్వతీ కటాక్షం కలగాలని అమ్మ వారిని వేడుకున్నారు. వేద పండితులు చిన్నారుల చిట్టి చేతులతో సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి అంటూ చిన్నారులతో ఓనమాలు దిద్దించారు. ఈ నేపథ్యంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల చిన్నారులతో సందడిగా మారింది. సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకునే పిల్లలకు బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఫోటోతో పాటు కుంకుమ అందజేశారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకున్న పిల్లలకు కళ్యాణ్ సూపర్ మార్కెట్ యాజమాన్యం పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిల్స్, బుక్ లు అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దాసరి రాములు, సిరిపురం శ్రీధర్, గడ్డం అనిల్, ఆచార్య ఆరికొల్ల సాహితీ, మాస్టర్ రమేష్ రాజా, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్

**పెంచికల్ పేట్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులను అందిస్తున్నట్లు దరగోపల్లి సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్ అన్నారు. ఎమ్మెల్యే పాల్వయారీష్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం పెంచికల్ పేట్ మండలం దరోగపల్లి గ్రామానికి చెందిన తెకం యశోద, బుర్రి కన్నక్క, నాయిని పేంటు బాయి లకు మంజూరైనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. అధికారులు చూపిన కొలతల ప్రకారం ఇంటి నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని, దశలవారీగా బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు సుధాకర్ మరియు నాయకులు బూరుగు మల్లేష్, శ్రీనివాస్, మహేష్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.



## పట్టణంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన పత్రాల తనిఖీ

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలచెట్టు ప్రాంతంలో ఎస్సై గోపతి నరేష్ తన సిబ్బందితో కలిసి శుక్రవారం ప్రత్యేక వాహన పత్రాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై వెళ్తున్న ద్విచక్ర వాహనాలను



ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహన దారులకు సంబంధించిన ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్లను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని వాహన దారులకు, హెల్మెట్ ధరించని వారికి, నంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలకు చలానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఈ ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించామని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లు డ్రైవింగ్‌లో పట్టుబడితే 25 ఏళ్ల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రాణ రక్షణ ఉంటుందని, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించడమైనదని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా తమ వెంట ఒరిజినల్ పత్రాలను కానీ,జీరాక్స్ కాపీలను వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కాండ్లీ గ్రామంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు :పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

వసంత పంచమి సందర్భంగా సముందర్పల్లి మండలం కాండ్లీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు జరిగాయి. పాఠశాలలో అందిస్తున్న విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయులు విద్యాప్రామాణాల పెంపుకు విద్యార్థులపట్ల చూపిస్తున్న శ్రద్ధ కారణంగా గ్రామ ప్రజలు ప్రభుత్వ





పాఠశాలపై నమ్మకం పెంచుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, గ్రామ సర్పంచ్ రాధిక, ఉప సర్పంచ్ ప్రశాంత్, వీడీసీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. వసంత పంచమి సందర్భంగా పిల్లలకు విద్య ప్రాముఖ్యతను వివరించి, ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాండ్లీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలపై పెరుగుతున్న ఆదరణకు ఈ అడ్మిషన్లు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా ఓటర్ల దినోత్సవం

**తిర్యాని,సూర్య మేజర్ న్యూస్:** తిర్యాని మండలం పరిధిలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మడవి రాజేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు ద్వారా మాత్రమే ప్రజల ఆశయాలు పాలనలో ప్రతిబింబిస్తాయని తెలిపారు. ఉపసర్పంచ్ చేని కుమార్ మాట్లాడుతూ, యువత ఓటు హక్కు విలువను గుర్తించి ఎన్నికల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటరు చైతన్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారో భారీ తిరుపతి, బి.ఎల్.ఓ.గ్రామ పంచాయతీ సిబ్బంది,పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ-ఎస్టీ అట్రాసిటీ కేసుల వేగవంత విచారణ -కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో, దర్యాప్తు వేగవంతం చేసి సకాలంలో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు పరిహారం జాప్యం లేకుండా అందించి, రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ విచారణలో జాప్యం లేకుండా చూస్తున్నామని వివరించారు. ఈ






సమావేశంలోఅదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత కుమారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, ఆర్డీఓ స్రవంతి, డివైఎస్ శ్రీనివాస్,ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచపూల. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని తరలిస్తే ఊరుకోమ్

**కడెం,సూర్య మేజర్ న్యూస్:** నిర్మల్ జిల్లా ఖానాపూర్ కు మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఉట్నూర్‌కు తరలించడాన్ని నిరసిస్తూ కడెం మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల



ఆధ్వర్యంలో కడెం తెలంగాణ తల్లి చౌరస్తా వద్దనున్న నిర్మల్ - మంచిర్యాల ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల గిరిజన నాయకుడు సిద్దార్థ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మల్ జిల్లా ఖానాపూర్ కేంద్రానికి మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్?ను అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి తరలించడం తీవ్ర అన్యాయమని వారు ఖండించారు. సుమారు 200 కోట్లతో నిర్మించనున్న ఈ పాఠశాలను ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి తరలించడం ఖానాపూర్ నియోజకవర్గ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటమేనన్నారు. ఖానాపూర్,కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాల విద్యార్థులకు విద్యాపరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి,ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలోనే రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూస శ్రీరాం, కమ్మల స్వామి, జాడి నర్సయ్య, మోహన్ నాయక్, దేవరాజు, పల్లె సత్యం, రఫిక్, బోర్లకుంట నాగేష్, ఇస్లావత్ గంగన్న,రాజేశ్వర్ గౌడ్, మైదాం రమేష్‌తో పాటు బిఆరఎస్, బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

**పెంచికల్ పేట్,జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:** పెంచికలపేట మండలంలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మరియు ఎల్కపల్లిలోని కిరణ్ మోడర్న్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మరియు సెయింట్ అంథోనీ పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా వేద పండితుల మధ్య సరస్వతి దేవి అమ్మవారికి పూజలు నిర్వహించి, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల కరస్పాండెంట్లు వేముల సాయికిరణ్, గణేష్ బిస్వాస్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని, నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించుకుని అమ్మవారి ప్రసాదం, విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎల్కపల్లి సర్పంచ్ భక్తు రాంచేందర్, మూలమఠం శివప్రసాద్ శర్మ, వేద పండితులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మండల నాయకులు గణపురం నాగన్న, జూనుగరి మధుకర్, చిరువేరు భాస్కర్, పాఠశాల కరస్పాండెంట్లు వేముల సాయికిరణ్, గణేష్ బిస్వాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## భారతి స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సారంగాపూర్,జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని బీరవెల్లి భారతి యుపిఎస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అయిటి పోశెట్టి తెలిపారు. నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులకు,వసంత పంచమిని పురస్కరించుకొని అక్షరాభ్యాసం నిర్వహించినట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ వనిత,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిలువేరు సుకన్య జ్ఞాపకార్థంగా విద్యార్థుల కు ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

**పెంచికల్ పేట్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో చిలువేరు శారద భాస్కర్ దంపతులు వసంత పంచమి ఉత్సవాలు పండితుల నడుమ ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాభక్తులతో పూజలు నిర్వహించారు. అనంతరం వారి కుమార్తె చిలువేరు సుకన్య జ్ఞాపకార్థంగా పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు






ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో ఎలకపల్లి సర్పంచ్ భక్తు రామచందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయనిర్మల, యాదగిరి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, మండల నాయకులు గణపురం నాగేష్, జునాగరి మధుకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తపస్ కాలసూచీ ఆవిష్కరణ

**నిర్మల్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:** సకల విద్య అధిధాయిణి అయిన శ్రీ సరస్వతీ మాత జన్మ తిథి వసంత పంచమి పర్వదినం మరియు భారత స్వాతంత్ర పోరాట ధీరుడు నేతాజీ జయంతి (పరాక్రమ దివస్) సందర్భంగా జాతీయవాదం, ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాటం చేసే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( తపస్) 2026 సంవత్సరపు కాలసూచిని భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ నిర్మల్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు శశిరాజ్,రాజేశ్వర్,సుదర్శన్,అశోక్,రవీంద్ర,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కుల చెల్లించిన అంజనీపుత్ర ఎస్టేట్స్ ఎం.డీ పిల్లి రవి కుటుంబ సభ్యులు



**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

వీరస్వరూపిణులైన గిరిజన వన దేవతలు సమ్మక సారలమ్మలకు అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి కుటుంబ సభ్యులు భక్తి శ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా అమ్మవార్లకు మొక్కుల చెల్లించారు. కోరిన కోరికలు తీర్చే వనదేవతలుగా ప్రఖ్యాతి చెందిన సమ్మక్క సారలమ్మకు తమ కోరికలు నెరవేరితే భక్తులు తమ నిలువెత్తు బంగారం (బెల్లం), మేకతో అమ్మవారిని కొలుచుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో అమ్మవార్లకు మంచిర్యాల అంజనీపుత్ర ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి తండ్రి పిల్లి మల్లయ్య, రవి కూతురు శ్రీ నిత్యా



లకు నిలువెత్తు బంగారాన్ని తులాభారం వేసి, అనంతరం పట్టణంలోని ఆయన నివాసంలో అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. నిలువెత్తు బంగారన్ని అమ్మవార్లకు సమర్పించి జనాలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పిల్లి రవి మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే వన దేవతలు సమ్మక్క సారలమ్మ తల్లుల కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆయన అమ్మవార్లను వేడుకున్నారు. ప్రజల ఆశీస్సులు, అమ్మవార్ల కరుణాకటాక్షాలు ఎల్లప్పుడూ తమపై, తమ కుటుంబం పై ఉండాలని వీరత్వాన్ని స్మరించే కానుకగా మా తండ్రి పిల్లి మల్లయ్య, కూతురు శ్రీ నిత్యాల నిలువెత్తు బంగారం సమర్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లి రవి కుటుంబ సభ్యులు, మిత్రులు, అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలు

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

భారత స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోనీ మాజీ ఆర్మీ



జవాన్ రాజేష్ పివ్ హాల్, రాణి పీవ్ హాల్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ పీవ్ హాల్ మాట్లాడుతూ జానకి నాథ్ బోస్, ప్రభావతి దేవి దంపతులకు జనవరి 23, 1897 ఒడిశాలోని కటక్‌లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మించారన్నారు. ఉన్నత విద్యభ్యాసం కోసం ఇంగ్లాండుకు వెళ్లి ఇండియన్ సివిల్ సర్వీస్ చదివిన బోస్ స్వాతంత్ర్య ఉద్యమంలో వీరోచిత పోరాటంతో బ్రిటిష్ పాలకులకు సింహ స్వప్నమయ్యాడన్నారు. సాయుధ సంగ్రామమే న్యాయమని నమ్మి, ప్రతి భారతీయుడు ఒక సైనికుడై దేశం కోసం ప్రాణార్పణ చేయాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు. జై హింద్ నినాదంతో హిందు ఫౌజ్ ను నడిపించిన వీరుడు అని ఆయన సేవలను కొనియాడారు. 2021 నుంచి ఈ రోజును పరాక్రమ్ దివస్?గా ప్రకటించారని, నేతాజీ ధైర్యం, దేశభక్తిని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భర్ పాయి పీవ్వాల్, సరోజ చందాలియా, రణవీర్ సర్వాన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫోరం మండల ప్రధాన కార్యదర్శిగా భూక్యా వనిత శ్రీనివాస్ ఎన్నిక

**పెంబి,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:** పెంబి మండల సర్పంచ్ ఫోరం ప్రధాన కార్యదర్శిగా తాటిగూడ సర్పంచ్ భూక్యా వనిత శ్రీనివాస్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శి వనిత శ్రీనివాస్‌ను శాలువాతో సత్కరించారు. ఇందులో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సత్యనారాయణ స్వామి, ఉపాధ్యక్షులు భీమ్ రావు,కోశాధికారి సుధాకర్,సర్పంచ్‌లు వెంకట్రాములు,విట్టల్, లింగన్న, శేఖర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీచర్స్ పేరెంట్స్ మీటింగ్

**భైంసా టౌన్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు భైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "పేరెంట్స్



టీచర్స్–మీటింగ్"ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శివరంజని మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా కళాశాలకు పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు భూషణ్ పాండే,సందీప్ కులకర్ణి,సతీష్,హరిప్రసాద్,రజనీకాంత్,గంగయ్య,లావణ్య,చందన,హాఫీజ్,లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేట్ కళాశాలలకు దీటుగా

## ప్రభుత్వ కాలేజీలో విద్యాబోధన

### - పోషకులు అధ్యాపకుల ప్రత్యేక సమావేశం
### - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**లోకేశ్వరం,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ కాలేజీలలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యాబోధన అందిస్తుందని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్ అన్నారు. మండల కేంద్రమైన లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం పోషకులు అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు కనిపిస్తున్న మౌలిక వసతులు,పేద విద్యార్థులకు ఆచరిస్తున్న సంస్కారణలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ప్రత్యేకశ్రద్ధతో డిజిటల్ తరగతులు,ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు,తదితరాలను గురించి తల్లిదండ్రులకు ప్రత్యక్షంగా వివరించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపక బృందం,మరియు తదితరులు పాల్గొన్నారు.



### భక్తి ప్రవత్తులతో సామూహికంగా

## హనుమ సింధూర అర్చనలు

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

వసంత పంచమిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు సామూహికంగా



సింధూరం, వడమాల సమర్పించి, హనుమ చాలీసా పారాయణం చేశారు. శుక్రవారం ఆలయంలో అర్చకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 23 హనుమాన్ జన్మదిన పూర్వాభాద్ర నక్షత్రం, వసంత పంచమి, శుక్రవారం కలిసి వచ్చిన శుభముహూర్తాన్ని పురస్కరించుకొని స్వామివారి కృపా కటాక్షాలు అందరికీ సిద్ధించాలని, మహిళ భక్తులతో హనుమాన్ సింధూర అర్చన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. శ్రీ రామచంద్రుని క్షేమం కొరకు సీతమ్మ తల్లి సౌభాగ్య వృద్ధి కొరకు తన తనువంతా సింధూరం ధరించిన స్వామి వారి జన్మ నక్షత్రం రోజున మన మహిళా మాతల సౌభాగ్య వృద్ధి కొరకు మహిళా మాతలచే సామూహికంగా దేవాలయంలో విశేష అర్చన నిర్వహించడం జరిగిందని తెలిపారు. సీతమ్మ నుదుటన ధరించిన సింధూరంతో శ్రీరామచంద్ర స్వామి క్షేమంగా ఉంటాడని తెలుసుకున్న హనుమంతుడు ఒళ్లంతా సింధూరం ధరించి భక్తిని చాటుకున్నాడని, పవిత్ర వసంత పంచమి రోజు ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాముడు హనుమంతునికి పూర్తి సింధూరం పూసినవారికి దీర్ఘాయుష్షు, కోరికల నెరవేర్పు వరం ఇచ్చాడని పురాణాలు చెబుతున్నాయని, ఇది శత్రు భయం, ఆర్థిక సమస్యల నుండి రక్షణ ఇస్తుందని, ధైర్యం, శని దోష నివారణ లభిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### సంస్కృతి సంప్రదాయాలతో

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని ఇల్లందు క్లబ్లో మందమర్రి ఏరియ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు ఎన్ వాణి రాధాకృష్ణ అధ్యక్షతన బొమ్మల కొలువు కార్యక్రమాన్ని తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించారు. పలు ఆకృతులతో కూడిన సెట్టింగు, బొమ్మలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది బొమ్మల కొలువును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలతి సూర్యనారాయణ (డైరెక్టర్ ఓ.పి) సతీమణి, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు (డైరెక్టర్ పి.పి) సతీమణి పాల్గొన్నారు. పల్లెటూరి



వాతావరణంతోపాటు సంస్కృతి ప్రతిబింబించేలా కుటీరం, మంచే పర్ణశాల, గోశాల, పురాతన పనిముట్లు వివిధ రకాల బొమ్మలు ఆకట్టుకున్నాయి. అనంతరం అధికారుల సతీమణుల నృత్యాలు, నాటికలు పలువురుని అలరించాయి. అనంతరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ఆటలు, ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్వరూప రాణి దేవేందర్, ఉమా శ్రీరాంపూర్ జీఎం సతీమణి, పద్మ గోలేటి జనరల్ మేనేజర్ సతీమణి, శివకుమారి జీఎం ఎస్టిపి సతీమణి, ఆశా కిరణ్, కెవిఎస్ లక్ష్మి జనరల్ మేనేజర్ సేఫ్టీ బిపిఏ రీజియన్ సతీమణి, కవిత జీఎం క్వాలిటీ బెల్లంపల్లి రీజినల్ సతీమణి, మణి క్లబ్ సెక్రటరీ, కవిత ట్రెజరర్, కమిటీ మెంబర్స్ సుల్తానా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు మరియు క్రీడల్లో ఎల్లప్పుడూ ముందుండాలి

**బెల్లంపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణి పాఠశాల విద్యార్థులు చదువు, క్రీడల్లో రాణించి తల్లిదండ్రులు గర్వపడేలా చేయాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం.విజయభాస్కర్ రెడ్డి అన్నారు.శుక్రవారం సింగరేణి పాఠశాలలో నిర్వహించిన వసంత పంచమి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సరస్వతి మాత ఆశీస్సులు కలగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని జనరల్ మేనేజర్ ఉపాధ్యాయులకు సూచించారు. ఎన్ఎస్టిఎస్ టాలెంట్ టెస్ట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా ఆధునీకరణ పనులు చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ. టు జిఎం కె.రాజమల్లు, డీజీఎం (సివిల్) ఎస్కే మదీనా బాషా, కరస్పాండెంట్ ఎం.శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యయుడు రవితేజ,వ్యాయమ ఉపాధ్యాయుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించాలి - ఏరియా జిఎం రాధాకృష్ణ

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

ఈ నెల 26న నిర్వహించనున్న రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధికారులకు సూచించారు. సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 26 న నిర్వహించబోవు రిపబ్లిక్ డే వేడుకల ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ. టు జిఎం జి ఎల్ ప్రసాద్, ఏరియా రక్షణ అధికారి భూ శంకరయ్య, ఏరియా డీజీఎం పర్సనల్ అశోక్, డీజీఎం ఏరియా స్టోర్స్ దూప్ సింగ్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ, సివిల్ ఎల్.శ్రీధర్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## నేతాజీ త్యాగమే స్వాతంత్ర్యానికి బాట..ధోని శ్రీశైలం

**వాంకిడి జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనతా పార్టీ వాంకిడి మండల ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం హాజరై




నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ధోని శ్రీశైలం మాట్లాడుతూ "నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను" అంటూ బ్రిటిష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన ధీరుడు నేతాజీ అని అన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆజాద్ హింద్ ఫౌజ్ ద్వారా పోరాట పటిమను, దేశభక్తిని ప్రజల్లో రగిలించిన మహానేతగా నేతాజీ నిలిచారని కొనియాడారు. యువత నేతాజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేతాజీ జయంతి సందర్భంగా అందరికీ 'పరాక్రమ్ దివాస్' శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుజిత్, సోనాపూర్ సర్పంచ్ పందరం సురేష్, బీజేపీ జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్ కుమార్, బీజేవైఎం వాంకిడి మండల అధ్యక్షుడు మండల వికాస్, బీజేపీ నాయకులు దుర్గం ప్రశాంత్, స్వరాజ్, సాయి వికాస్, గణేష్, నాగ, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో అక్షరాభ్యాసం

**చింతలమానేపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

మండలం డబ్బా గ్రామంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో



వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు తూమోజు తిరుమల చార్య చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. మాఘ శుద్ధ పంచమి నాడు అక్షరాభ్యాసం చేయిస్తే పిల్లలు జ్ఞానవంతులుగా ఎదుగుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అద్దాల మల్లేష్, అంగన్వాడీ ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ నూతన ఎస్‌హెచ్‌ఓ.గా గుంపుల విజయ్ - జిల్లా ఎస్పీకి పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరణ

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:**

సాధారణ బదిలీల్లో భాగంగా ఈరోజు ఉట్నూర్ ఎస్‌హెచ్‌ఓ.గా గుంపుల విజయ్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ని పూల మొక్క అందజేసి బాధ్యతలను స్వీకరించారు. 2020 బ్యాచ్కు సంబంధించిన ఎస్సై ఇదివరకు ఆసిఫాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సైగా పనిచేస్తున్న జి విజయ్ ఉట్నూర్ ఎస్సైగా బాధ్యతలను స్వీకరించినన్నారు. విభిన్న సంస్కృతులు, మతాల మధ్య కలిసి ఉన్న పట్టణం ఉట్నూరులో, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలని సూచించారు.

## సమ్మక్క--సారలమ్మ జాతరకు డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు ఆహ్వానం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** తిర్యాణి మండలంలోని కన్నెపల్లి గ్రామపంచాయతీ చిన్న అరటిపల్లి స్టేజీ వద్ద ఈ నెల 28వ తేదీ నుంచి నిర్వహించనున్న శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతరలో పాల్గొనాలని జాతర



నిర్వహణ కమిటీ సభ్యులు డీసీసీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్కకు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు జాతర నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్ల వివరాలను ఆమెకు తెలియజేశారు. ఆదివాసీల ఆరాధ్య దైవాలైన సమ్మక్క--సారలమ్మ జాతరను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని తెలిపారు.డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, సమ్మక్క--సారలమ్మ జాతర ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొంటూ ఈ పవిత్ర జాతరను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. జాతర నిర్వహణకు కమిటీ సభ్యులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జాతర నిర్వహణ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వసంత పంచమి సందర్భంగా గాయత్రి విద్యాలయంలో సరస్వతి పూజ

**చింతలమానేపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్** మండలంలోని గాయత్రి విద్యాలయంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యాదేవత సరస్వతి అమ్మవారికి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి, పుష్పార్చనలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని అమ్మవారిని ప్రార్థిస్తూ విద్యాబుద్ధులు, సద్బుద్ధులు ప్రసాదించాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వసంత పంచమి విద్యార్థుల జీవితంలో జ్ఞానం, వినయం, క్రమశిక్షణను పెంపొందించే పర్వదినమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని మరింత పెంచిందన్నారు.





## వాలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణం - ఫిబ్రవరి 1న సనాతన ధర్మ సేవా సమితి కార్యక్రమం

**సిరికొండ, జనవరి 20, సూర్య మేజర్ న్యూస్**

సనాతన ధర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ మహోత్సవం ఈసారి ఫిబ్రవరి 1న (ఆదివారం) జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివాలయం వద్ద నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం భవ్య దివ్య శోభాయాత్ర నిర్వహించనున్నారు.కార్యక్రమంలో శ్రీ నారాయణ మహారాజ్ ప్రవచనాలు, అలాగే వివిధ మండలాల నుంచి వక్తల ప్రసంగాలు ఏర్పాటు చేసినట్లు సమితి సభ్యులు తెలిపారు. అనంతరం సనాతన ధర్మ సేవా సమితి వార్షికోత్సవ సభ కూడా జరుగనుంది.కార్యక్రమం అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు చెప్పారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై హనుమాన్ చాలీసా సామూహిక పారాయణాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## బీజేపీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల దరఖాస్తుల స్వీకరణ

**బెల్లంపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల దరఖాస్తులను స్వీకరించడానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల కృష్ణమూర్తి, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ బుర్రెడ్ల కేశవ రెడ్డి, కో కన్వీనర్ పులగం తిరుపతి, రాచర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తగు సలహా సూచనలు తెలియజేయడం జరిగింది. అలాగే ఆశావాహుల దగ్గర నుంచి అభ్యర్థులను బయోడేటా కూడా స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారాపు శ్రావణ్, పట్టణ ఉపాధ్యక్షులు గాండ్ల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునురాజుల అరవింద్, ఏరోజు శ్రీనివాస్, కాళ్ళపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్,గోమాస కమల,ధార రాజేష్,రామోజీ శ్రీనివాస్, ఓం సాయి, మహేష్, ఉప్పు లక్ష్మి పాల్గొన్నారు.

## సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడిగా కుదిరె వెంకన్న ఎన్నిక

**జన్నారం, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండలం సర్పంచ్ల ఫోరం కార్యవర్గాన్ని శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలుండగా 21 గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరై నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టీజీ పల్లి సర్పంచ్ కుదిరె వెంకన్న, అదేవిధంగా ఉపాధ్యక్షులుగా భుక్య నిర్మల, బోడ శంకర్, పంజాల సురేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దినేష్ కుమార్ పవార్, సంయుక్త కార్యదర్శులుగా రామటెంకి రాజేష్, మెస్రం రాజ్ కుమార్, సామల్ల విజయలక్ష్మి, కోశాధికారిగా గుగ్లావత్ శంకర్, ముఖ్య సలహాదారులుగా జక్కు సుష్మ భూమేష్, లకవత్ సక్రు నాయక్, అజ్మీర కళావతి నందు నాయక్, బొంతల నాగమణి మల్లేష్, కొత్తపల్లి వనిత శ్రీను లు ఎన్నికయ్యారు. వీరిని మిగతా సర్పంచ్లు శాలువాలతో పూలమాలలతో సత్కరించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నూతి రామయ్య, తోడసం రజిత, గుగ్లావత్ సంగీత, మురిమడుగుల కళావతి, కుర్ర భాగ్యలక్ష్మి, అల్లం మాధవి, తాళ్లపల్లి విజయ, కాంగ్రెస్ నాయకులు ముత్యం సతీష్, దుమాల్ల రమేష్, మామిడిపల్లి ఇందయ్య, పాత బాలరాజు, అబ్దుల్ ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మ రావ, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల విద్యాధికారులతో ప్రధానమంత్రి పోషణ్ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలని, వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. జిల్లాలోని 747 పాఠశాలలో చదువుతున్న 37 వేల 749 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు రోజు విడిచి రోజు కోడిగుడ్డు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 నుండి 8వ తరగతి విద్యార్థులకు సంబంధించిన మధ్యాహ్న భోజన పథకం చెల్లింపులు డిసెంబర్ - 2025 వరకు జరిగాయని, మిగతా పెండింగ్ లో ఉన్న బిల్లులు త్వరలోనే చెల్లించడం జరుగుతుందని, పథకానికి సంబంధించిన బిల్లులు



ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలిపారు. జిల్లాలో దాదాపు 72 శాతం విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం కింద లబ్ధి పొందుతున్నారని, 100 శాతం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 11 శాతం పాఠశాలలలో మాత్రమే కిచెన్ గార్డెన్స్ అందుబాటులో ఉన్నాయని, పాఠశాలలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో కిచెన్ గార్డెన్స్ (స్కూల్ న్యూట్రిషన్ గార్డెన్) ఏర్పాటు చేసేలా కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన పథకం సంబంధిత రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, ఆహారాన్ని వేడి వేడిగా విద్యార్థులకు అందించాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తమ పరిధిలోని పాఠశాలను సందర్శిస్తూ మధ్యాహ్నం భోజన పథకం నిర్వహణపై పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వంటశాలల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు తరచుగా వైద్య పరీక్షలు చేయాలని, ఎత్తు, బరువు, కొలతలు సేకరించి స్టూడెంట్ హెల్త్ కార్డు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వంట మనుషులు, సహాయకులు వంట చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, వంట చేయడానికి నాణ్యమైన సామాగ్రి, తాజా కూరగాయలను వినియోగించాలని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వడ్డించే ఆహారం నాణ్యత, పోషక ప్రమాణాలను పరీక్షించాలని తెలిపారు. పాఠశాలలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమానికి సమగ్ర శిక్ష అభియాన్ నిధులను సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. కె.జి.బి.వి.లు, ఆశ్రమ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, ఉపాధ్యాయుల పనితీరును సమీక్షించాలని, ముందస్తు సమాచారం లేకుండా విధులకు గైర్హాజరు అయిన ఉపాధ్యాయులకు షో కాజ్ నోటీసులు జారీచేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక యువత ప్రతిభకు వేదికగా

# సిరికొండ ప్రీమియర్ లీగ్

**సిరికొండ, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంత యువత క్రీడా ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించిన సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సమగ్రంగా ముగిసింది. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయి.



మ్యాచ్‌ల అనంతరం నిర్వహించిన బహుమతుల కార్యక్రమం ప్రజల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్, ఏఎంసీ వైస్ చైర్మన్ చౌహాన్ శేషరావు హాజరై మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావం మాత్రం ప్రతి ఆటగాడిలో ఉండాలని సూచించారు. గ్రామీణ క్రీడలను మరింత అభివృద్ధి చేయడానికి అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చంద్రకళ రఘురామ్, సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తు, ఉప సర్పంచ్ తోకల రాజు, సుంకిడి సర్పంచ్ రాథోడ్ గణపతి, ఉప సర్పంచ్ బీంరావ్, సొంపల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, మాదాపూర్ సర్పంచ్ ఇమ్రాన్ షాదుల్ల, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, ఏఎంసీ డైరెక్టర్ ప్రకాశ్, వార్డ్ సభ్యులు షేక్ ఇమామ్, కస్బె రామారావు, బియ్యల రాజేశ్వర్, సందీప్, ముక్రం, ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు కంచం లక్ష్మన్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ షేక్ బషీర్, రషీద్, గజానంద్, తోడసం భూపతి, ఆదాం, జక్తప్ ఈశ్వర్, దేవిసెట్ తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

**ఖానాపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ పట్టణ కేంద్రంలో రుద్ర ట్రేడర్స్ బర్జర్ పెయింట్స్ షాప్ ను ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులైన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఆకుల నవీన్ మరియు ప్రశాంత్, రాహుల్ లకు జాన్సన్ నాయక్



శుభాకాంక్షలు తెలిపారు. ఆనంతరం జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ఇలాంటి కొత్త వ్యాపారాలు ప్రాంతీయ అభివృద్ధికి దోహద పడతాయని, యువత వ్యాపార రంగంలో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు సులభంగా చేరుకునే ప్రదేశంలో, ఆధునిక సౌకర్యాలతో ఈ పెయింట్స్, పి.వో.పి, పి.వి.సి, ను అందుబాటులోకి తీసుకురావడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.12 లక్షల భీమా చెక్కు అందజేత

**వాంకిడి జనవరి 23సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రానికి చెందిన హెమింద్ర అనే యువతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె పేరున మంజూరైన రూ.12 లక్షల భీమ చెక్కును శుక్రవారం ఆమె తండ్రి బాబురావుకు అందజేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పథకం కింది రూ.2 లక్షలు మంజూరు కాగా ఎస్బీఐ జనరల్ ఇన్సురెన్స్ రూ.10 లక్షలు మంజూరైనట్లు టిజీబి బ్యాంకు మేనేజర్ జాడి కృష్ణ తెలిపారు. ఈ మేరకు మృతురాలికి నామినీగా ఉన్న ఆమె తండ్రి 'బాబురావుకు రూ.12 లక్షల చెక్కు అందజేయడం జరిగిందని అన్నారు. ఖాతాదారులు ప్రతీ ఒక్కరు భీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, ఆసిఫాబాద్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ సంజీవ్, సాయి కిరణ్, ప్రశాంత్, ఖాతాదారుల సేవా కేంద్రం ప్రతినిధి దుర్గం రాకేష్ పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ గా ఎ మారుతి ప్రసాద్

**రామకృష్ణాపూర్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా ఎ మారుతి ప్రసాద్



శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. రానున్న మున్సిపల్ ఎలక్షన్ నేపథ్యంలో సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడ కమిషనర్ గా విధులు నిర్వహించిన జి రాజు అదిలాబాద్ బదిలీ కాగా రామగుండం విధులు నిర్వహిస్తున్న మారుతి ప్రసాద్ క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ బాధ్యతలు చేపట్టారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

**పెంచికల్ పేట్, జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:**

మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆల్బర్ట్ శుక్రవారం పోతపల్లి గ్రామ



పంచాయితీలోనీ గోంట్లపేట గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించినవారు ఇళ్ల కట్టడాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ ఆల్బర్ట్ ఆదేశించారు. ఈ ఇళ్ల ద్వారా పేదలకు ఆసరా అవుతుందని, నిర్మాణ పనులు రాయితీలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి చౌదరి రాకేష్, కారోబార్ మండిగ సంజీవ్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సిరికొండ, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్,**

సిరికొండ మండలంలోని రాయిగూడ ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులకు వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు. పండుగ సందర్భంగా విద్యార్థులు భక్తి గీతాలు ఆలపించడంతో కార్యక్రమం మరింత శోభాయమానంగా మారింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ ప్రకాష్, తుక్డోజి, రతన్ సింగ్, గంజానంద్, కేశవ్, గోవింద్ శ్రీరామ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వివేకానంద పాఠశాలలో ఘనంగా అక్షరాభ్యాసం

**పెంబి, జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:**పెంబి మండలంలోని వివేకానంద పాఠశాలలో శుక్రవారం వసంత పంచమిని ఘనంగా జరుపుకోవడం జరిగింది. వేద పండితునిచే సరస్వతి పూజ మరియు పిల్లలకు ఉచిత



అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. పాఠశాలలో 25 మంది పిల్లలు ప్రవేశాలు పొందడం జరిగిందనీ పాఠశాల డైరెక్టర్ పుప్పాల మల్లేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పుప్పాల సుజాత,ప్రిన్సిపాల్ భూక్యా కైలాస్, ఉపాధ్యాయులు వినోద్, సౌజన్య,సుప్రియ, రచన నందిని, జయశ్రీ, అక్షయ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## హరిహర దేవస్థానంలో వసంత పంచమి రజతోత్సవ వేడుకలు - దేవస్థాన నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని హరిహర దేవస్థానంలో వసంత పంచమి రజతోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మాఘ శుద్ధ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం గణపతి హోమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు, మధ్యాహ్నం శాస్త్రప్రీతి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మండల తహసీల్దార్ పనగంటి సతీష్ కుమార్ శర్మ చేతులమీదుగా దేవస్థాన నూతన కమిటీ సభ్యులు బాధ్యతలను స్వీకరించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో గౌరవ అధ్యక్షులుగా బర్ల సదానందం, ప్రెసిడెంట్ గా తౌటం శ్రీనివాస్, సెక్రటరీగా రమేష్ గౌడ్, కోశాధికారిగా కొమ్ము రాజేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

